| | | | |
|---|---|---|---|
| Publication: | **Eenadu** | Edition: | **Bangalore** |
| Published Date: | **07 Aug 2015** | Page No.: | **3** |
| | | Display: | **1/1** |

# టీసీఎస్ ఐటీ క్విజ్‌లో నగర విద్యార్థుల సత్తా

**బెంగళూరు(హెబ్బాళ), న్యూస్‌టుడే:** జాతీయ స్థాయిలో ఐటీ పరిజ్ఞానంపై విద్యార్థులకు నిర్వహించిన పోటీల్లో ఇందిరానగర్ నేషనల్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు గెలుపొందారు. బెంగళూరు వలయం పరిధిలో నిర్వహించిన తుది పోరులో ఈ పాఠశాలకు చెందిన శ్యామ్ గోపాల్, కార్తీక్, అఖిల్ సిద్ధార్థ విజేతలుగా నిలువగా వీరికి ప్రథమ బహుమతి కింద ల్యాప్‌ట్యాప్‌ను అందజేశారు. కోరమంగల ఎన్‌పీఎస్ విద్యార్థులు విక్రమ్ శేఖర్, అంకిత్ శివ ద్వితీయ స్థానంలో నిలిచారు. సమాచార సాంకేతిక రంగాల్లో 8నుండి 12వ తరగతి విద్యార్థులకు అవగాహన కల్పించే దిశగా నిర్వహించిన ఈ పోటీల్లో జాతీయ స్థాయిలో అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొంటున్నట్లు టీసీఎస్ భారత విభాగాధిపతి నాగరాజు ఐజ్రి చెప్పారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నగర అదనపు పోలీసు కమీషనర్ ప్రతాప్ రెడ్డి పాల్గొని విజేతలను అభినందించారు.



విజేతలకు బహుమతులు అందిస్తున్న ప్రతాప్‌రెడ్డి, నాగరాజు ఐజ్రి